ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 298 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 4 ఫిబ్రవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం



### ఎస్సీవర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై చర్చ
### ఉదయం కేబినేట్ భేటీలో బీసీ నివేదికకు ఆమోదం
### అసెంబ్లీకి కేసీఆర్ రావాలన్న మంత్రి పొన్నం

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (ప్రభాత ఉదయం):** ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణపై మంగళవారం జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకోసం మంగళవారం అసెంబ్లీ ఒకరోజు సమావేశం కాబోతున్నది. సుప్రీం తీర్పునకు అనుగుణంగా చర్చించి ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రత్యేక సమావేశానికి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విపక్ష నేత కెసిఆర్‌కు సూచించారు. ఆయన వస్తారా లేదా అన్నది అనుమానంగానే ఉంది. ఇకపోతే బిసి కమిషన్ నివేదికను ఉదయం జరిగే కేబినేట్ సమావేశంలో చర్చించి ఆమోదిస్తారు. అనంతరం అసెంబ్లీలో చర్చకు పెడతారని అంటున్నారు. ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీకి, ఏకసభ్య కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ మధ్య కీలక భేటీ కొనసాగింది. ఈ మీటింగ్ లో ఉత్తమ్ కుమార్ తో పాటు కమిటీ వైస్ ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాబినెట్ సబ్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ నివేదికను ఏక సభ్య కమిషన్ అందజేసింది. ఆగస్టు 1వ తేదీ, 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.అయితే, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు అధ్యయనం కోసం రాష్ట్ర సర్కార్ 2024 అక్టోబర్ 11న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమించింది. రెండు నెలల్లో అధ్యయనం చేసి తుది నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి ఇవ్వాలని సూచించింది. దీంతో అధ్యయనం పూర్తి చేసిన కమిషన్ ఈరోజు సబ్ కమిటీకి రిపోర్టును అందజేసింది. కేబినెట్ సబ్ కమిటీ తిరిగి మరోసారి సమావేశం అయ్యింది. సచివాలయంలో చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భేటీలో మళ్లీ సమావేశం అయ్యారు. కాగా, మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనేది వేచి చూడాల్సిందే. ఈ సమావేశాల్లోనే బిసి రిజర్వేషన్లు, కులగణనపై సుదీర్ఘ చర్చ జరుపబోతున్నట్లు ..మిగతా 2లో



## రైల్వే కేటాయింపుల్లో తెలుగు రాష్ట్రాలకు
# పెద్దపీట

### తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు
### కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నాం
### త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు
### రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (ప్రభాత ఉదయం):** తెలుగు రాష్ట్రాల నుంచి మరిన్ని వందే భారత్ రైళు నడుపుతామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. రైల్వే ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగలేదని వివరించారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యం అవుతోందన్నారు. సోమవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇటీవల స్విట్జర్లాండ్ వెళ్లి అక్కడి రైల్వే ట్రాక్‌లను పరిశీలించాం. రైల్వే ట్రాక్‌ల నిర్వహణలో స్విట్జర్లాండ్ ..మిగతా 2లో

### కుంభమేళా తొక్కిసలాట
# ఘటనపైచర్చించాలి
### పార్లమెంటులో విపక్షాల ఆందోళన.. తిరస్కరించిన స్పీకర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (ప్రభాత ఉదయం):** కుంభమేళాలో మౌని అమావాస్య రోజున జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను పార్లమెంట్ చర్చించాలంటూ లో విపక్షాలు లేవనెత్తాయి. సోమవారం ఉభయ సభలు ప్రారంభం అయిన వెంటనే పెద్దఎత్తున నిరసనలు చేపట్టడంతో గందరగోళ వాతావరణం ఏర్పడిరది. ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తనను లోక్‌సభ స్పీకర్ తీవ్రంగా ఖండిరచారు. పన్ను చెల్లింపుదారుల డబ్బును వృథా చేయొద్దని, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ఆ ఘటన గురించి ప్రస్తావించాలని స్పీకర్ ఆదేశించినప్పటికీ.. నినాదాలు ఆగలేదు. ఈ పరిస్థితుల మధ్యే లోక్‌సభ కార్యకలాపాలు కొనసాగాయి. పార్లమెంట్ ..మిగతా 2లో

# మంచు ఫ్యామిలీలో ఆస్తి చిచ్చు



### కలెక్టర్ ముందు హాజరైన తండ్రీకొడుకులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (ప్రభాత ఉదయం):** మంచు ఫ్యామిలీలో ఆస్తి తగాదాలు కొనసాగుతున్నాయి. ఆస్తి తగాదాలో భాగంగా సోమవారం మధ్యాహ్నం నటుడు మోహన్ బాబు, మంచు మనోజ్ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లారు. డాక్యుమెంట్స్ తో కలెక్టరేట్ కార్యాలయం లోపలికి వెళ్లారు మనోజ్. కలెక్టరేట్ కార్యాలయంలోని మెజిస్ట్రేట్ కలెక్టర్ ప్రతిమా సింగ్ ఎదుట విచారణకు హాజరయ్యారు . మోహన్ బాబు ఫిర్యాదు మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఇద్దరికీ నోటీసులిచ్చిన సంగతి తెలిసిందే.. జనవరి 18న మోహన్ బాబు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. రంగారెడ్డి జిల్లా జల్ పల్లిలో ఉన్న తన ఆస్తులను కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్నారని .. తన నివాసంలో ఉన్న వారందరినీ వెంటనే ఖాళీ చేసి తనకు అప్పగించాలని కలెక్టర్‌ను కోరారు. మనోజ్ ..మిగతా 2లో

# బీసీ కులగణనపై ప్రభుత్వం కాకి లెక్కలు

### తెలంగాణలో 50 నుంచి 52 శాతం బిసిల సంఖ్య
### బిసి గణన నివేదికపై అనుమానాలు
### స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లపై బిల్లు
### ఎమ్మెల్సీ కవిత డిమాండ్



**కరీంనగర్, ఫిబ్రవరి 3 (ప్రభాత ఉదయం):** బిసి కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పిందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. కులగణన నివేదికపై సోమవారం కరీంనగర్ లో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేసిన సమగ్ర కులగణనతో కోటి 15 లక్షల ఇళ్లు, జనాభా 3. 70 కోట్లు అని తేల్చిందని , అయితే దీనిపై అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఏ లెక్కన చూసినా తెలంగాణలో 50 నుంచి 52 శాతం బిసిలు ఉన్నట్లు తెలుస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 46. 2శాతం ఉన్నట్లు తేల్చారని ఆరోపణలు చేశారు. బిసిలు 46 శాతం ఉన్నారని సిఎం రేవంత్ రెడ్డి గుండె మీద చేసుకుని చెప్పాలని డిమాండ్ చేశారు. కరెక్టే అయితే సర్వేలో తానిచ్చిన వివరాలు, తన పేరు ఆధార్ కార్డు కొడితే రావాలని చెప్పారు. సర్వే రిపోర్ట్ ను వెబ్ సైట్లో అందుబాటులో ఉంచాలని కవిత డిమాండ్ చేశారు.
కులగణనపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మిస్ అయిన వారి కోసం మళ్లీ అవకాశం ఇవ్వాలన్నారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల పెంపు కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. శాసనసభలో లఘు చర్చతో లాభం లేదన్నారు. బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపని ప్రశ్నించారు. జిల్లా పర్యటనలో భాగంగా పెద్దపల్లికి చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మేమెంతుంటే.. మాకంత వాటా అంటూ రాహుల్ గాంధీ నినాదం ఇచ్చారని గుర్తుచేశారు. దానిప్రకారం 46.3 శాతం బీసీలు, 10 శాతం బీసీ ముస్లింలు.. మొత్తం కలిపి 56 శాతం జనాభా ఉందని చెప్పారు. రిజర్వేషన్లను అమలు చేయాలంటూ రాజ్యాంగం పట్టుకొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ.. బీసీల విషయంలో ఎందుకు వెనక్కితగ్గుతున్నారని నిలదీశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 83 లక్షల ఇండ్లు, 3.5 కోట్ల జనాభా ఉన్నట్లు తేలిందని చెప్పారు.

# తెలంగాణలో కులగణన చేసి చూపాం

### దేశ వ్యాప్తంగా చేపట్టాల్సిన అవసరం ఉంది
### మోడీ మేకిన్ ఇండియా అట్టర్ ఫ్లాప్
### నిరుద్యోగ సమస్యపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం
### అమెరికా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం అందని మోడీ
### రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో రాహుల్
### రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (ప్రభాత ఉదయం):** తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశంలో 90 శాతం జనాభా ఉన్న ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలకు హక్కులు దక్కడం లేదంటూ పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన పూర్తి చేశాం.. ఈ కులగణనలో ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి.. అంటూ లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తెలంగాణ జనాభాలో 90 శాతం మంది ఓబీసీలు.. దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు ఉన్నారంటూ రాహుల్ గాంధీ వివరించారు. బీజేపీలో కూడా 50 శాతం మంది ఎంపీలు ఓబీసీ వర్గానికి చెందిన వాళ్లేనని, కానీ వాళ్లకు మాట్లాడే అధికారం లేదంటూ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టినప్పుడే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టంచేశారు. దీని కోసం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ప్రసంగంలో కొత్త విషయాలు లేవని.. నిరుద్యోగ సమస్యను నుంచి దేశం బయట పడలేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా వల్ల ఎలాంటి మార్పు జరగలేదని వివరించారు. ప్రధాని మోదీ మేక్ ఇన్ ఇండియా నినాదం మంచిదే అయినప్పటికీ.. దాని లక్ష్యం నెరవేరడం లేదన్నారు. నిరుద్యోగ సమస్యను అప్పటి యూపీఏ ప్రభుత్వంతో పాటు ఇప్పటి ఎన్డీఏ సర్కార్ కూడా పరిష్కరించ లేదన్నారు.



# ఉప ఎన్నికలకు సిద్ధం కండి



### పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు తప్పదు
### సుప్రీం గత తీర్పులే ఇందుకు నిదర్శనం
### పార్టీ నేతలకు ఎక్స్ వేదికగా కెటిఆర్ పిలుపు
### కెటిఆర్ పిటిషన్‌ను 10వతేదీకి వాయిదా వేసిన సుప్రీం

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (ప్రభాత ఉదయం):** బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పైనా వేటు పడుతుందన్నారు. అలాగే, ఫిరాయింపు దారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం అసాధ్యమన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యే వ్యవహారంలో కేటీఆర్ వేసిన పిటిషన్ విచారణ సోమవారం నాటికి వాయిదా పడింది. గతంలో ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌లతో కలిపి విచారిస్తామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. ఇక, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు ..మిగతా 2లో

# తెలంగాణపై బిజెపికి చిత్తశుద్ధి లేదు

### మాజీ జెడ్పి చైర్మన్ సరిత


రోడ్డుపై బైఠాయించి కేంద్ర బడ్జెట్ పై నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ జెడ్పి చైర్మన్ సరిత

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి3(ప్రభాత ఉదయం)కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రం పట్ల కక్ష పూరితంగా వ్యవహరించిందని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత అన్నారు. బడ్జెట్‌లో తెలంగాణపై కేంద్ర ప్రభుత్వ వివక్ష వైఖరికి నిరసనగా టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆమె నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మోడీ మొత్తం దేశానికి ప్రధాన మంత్రియా లేక ఉత్తర రాష్ట్రాలకు మాత్రమే ప్రధాన మంత్రియా అనీ అనుమానం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్ ఎన్నికల సందర్భంగా ప్రధానమంత్రి నిధులను స్వార్ధ పూరితంగా ఆ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయించారని ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్లో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయానికి చిత్తశుద్ధిగా బిజెపి ఎంపీలు 8 మంది రాజీనామా చేయాలని వారు రాజీనామా చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా అండగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. ఇది కుర్చీ కాపాడుకోవడం కోసం పెట్టిన బడ్జెట్ లాగా ఉందన్నారు. ఏపీలో పోలవరం నిర్మాణానికి వేల కోట్లు ఇస్తామంటున్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో ప్రాజెక్టులకు ఎందుకు నిధులు ఇవ్వరని ప్రశ్నించారు. వివక్ష లేకుండా తమ రాష్ట్రానికి రావల్సిన నిధులు కేటాయించాలన్నారు. అదే సందర్భంగా పునర్విభజన చట్టంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని మాత్రం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. మద్దతు ఇచ్చే పార్టీలతో లాలూచీ పడిన బడ్జెట్ లా ఉందని విమర్శించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, ఆయా స్థాయిల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల మహిళా, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో వసంత పంచమి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి3(ప్రభాత ఉదయం)వసంత పంచమిని సోమవారం గద్వాల పట్టణంలో హైందవ భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. వివిధ పాఠశాలల్లో సరస్వతీ అమ్మవారికి విశేష పూజాదికాలు నిర్వహించారు. గద్వాలలోని విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ లో వసంత పంచమిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెలవైన సరస్వతి మాతకు పూజలు చేశారు. సరస్వతి దేవి ఆవాహన పూజ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం విద్యార్థులచేత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ శ్రీదర్, ప్రిన్సిపల్ రత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్‌గా విధుల్లో చేరిన ఎం రమేష్

# విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన ఎం రమేష్

### శంషాబాద్ లో విధుల్లో చేరిన ఎల్ ఐ రమేష్

### రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన విద్యుత్ ఉద్యోగ 1104 సంఘం నాయకులు

శంషాబాద్, ఫిబ్రవరి 3(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ లో లైన్మెన్‌గా పనిచేస్తున్న ఎం రమేష్ లైన్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందాడు. సోమవారం లైన్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన ఎం రమేష్ విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ ఆధ్వర్యంలో శంషాబాద్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషాను కలిసి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఏఈ షేక్ బాషా మాట్లాడుతూ... విద్యుత్ సంస్థ లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి యాజమాన్య సూచనలను విధిగా పాటిస్తూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ సంస్థ అభ్యున్నతి కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగ సంఘం నాయకుడు అజీమ్ మాట్లాడుతూ... యూనియన్ ఎల్లప్పుడు ప్రతి ఉద్యోగికి కష్టాలు వచ్చినప్పుడు అండగా ఉంటూ సంస్థ యాజమాన్యం సూచనలను ముందుకు తీసుకెళుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో 1104 యూనియన్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి శ్రీనివాస్, అడిషనల్ సెక్రటరీ రమణ, డివిజన్ ట్రెజరర్ వి వరప్రసాద్, యూనియన్ ప్రతినిధులు శ్రీనివాస్, నిషా తృ నాయక్, ఎం రాజేష్, బి ఎన్ వి ప్రసాద్, ఎం మహిపాల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

మొదటి పేజీ తరువాయి...

మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉదయం జరిగే కేబినెట్‌లో ప్రభుత్వం నిర్ణయం ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సమగ్ర ఇం టింటి కుటుంబ సర్వే, కులసర్వేకు సంబంధించి శాసనసభలో తీర్మానం చేసుకొని ప్రత్యేక కమిషన్ వేసుకున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ ప్రక్రియ పూర్తి అయ్యిందన్నారు. అది కార్యరూపం దాల్చడానికి ఈ సమావేశం నిర్వహించామని మంత్రి తెలిపారు. వర్గీకరణపై సబ్ కమిటీ తీసుకున్న ప్రిగేసివ్ యాక్టివిటీస్‌పై చర్చించామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు, కులగణన నివేదికపై చర్చకు పెట్టి ప్రజాస్వామిక విధానం ద్వారా వాటిని ముందుకు తీసుకుపోవాలన్నదే తమ నాయకుడి ఉద్దేశ్యమని మంత్రి పొన్నం తెలిపారు. తమ పార్టీ లక్ష్యం దేశంలోనే ఒక చారిత్రాత్మక మార్పు తీసుకురావడమేనని ఆయన పేర్కొన్నారు. దేశం మొత్తానికి రోల్ మోడల్ కావాలన్న ఉద్దేశ్యంతో అన్నిరకాల అంశాలను చర్చించడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేశామని, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణపై సిఎం రేవంత్ కేబినెట్ సబ్ కమిటీ వేశారని, సబ్ కమిటీ సూచన మేరకు వన్ మ్యాన్ కమిషన్‌ను నియమించారని ఆయన తెలిపారు. రిపోర్టుపై కేబినెట్లో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెడుతామని ఆయన తెలిపారు.

## డిప్యూటి సిఎం భట్టితో బిసి కమిషన్ సభ్యుల భేటీ

హైదరాబాద్,ఫిబ్రవరి 3(ఆర్ఎన్ఎ): డిప్యూటీ సిఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో బీసీ కమిషన్ సమావేశం అయ్యింది. ఉమ్మడి జిల్లాల పర్యటనలో పలు కులాల పేరు మార్పు అభ్యంతరాలు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ లో మల్లు భట్టి విక్రమార్క తో భేటీ అయ్యారు. ఇప్పటికే బీసీ కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల పర్యటన తరువాత వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొన్ని కులాల పేర్లు మార్పులు, అభ్యంతరాలు స్వీకరించిన తరువాత వచ్చిన అన్ని అంశాలను వివరించారు. బిసి కమీషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాలలక్ష్మీ రంగు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో చర్చించడం జరిగింది. వివిధ విజ్ఞప్తులను వాటి పర్యవసానాలను మంత్రితో కూలంకషంగా చర్చించడం జరిగింది. బిసి కమిషన్ కు మరిన్ని అధికారాలు కల్పిస్తూ చట్ట సవరణ చేయాల్సిన విషయమై సవివరంగా చర్చించారు.

### కుంభమేళా తొక్కిసలాట

# ఘటనపైచర్చించాలి

మొదటి పేజీ తరువాయి...

బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. మహాకుంభమేళా తొక్కిసలాట ఘటనపై చర్చ చేపట్టాలంటూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. కుంభమేళా ఘటనపై సమాధానమివ్వాలి అని నినాదాలు చేస్తూ ప్రతిపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లాయి. మృతుల జాబితాను వెల్లడిరచాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత మృతుల సంఖ్యను వెల్లడిరచేందుకు యోగి ప్రభుత్వం నిరాకరించిందని, వాస్తవ సంఖ్యను దాచిపెడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పార్లమెంట్ అజెండాపై బిజెనెస్ అడ్వయిజరీ కమిటీ నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. నిబంధనలు 267 కింద ఇచ్చిన మొత్తం 9 నోటీసులను రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ తిరస్కరించారు. 2022 డిసెంబర్ 8, డిసెంబర్ 19న రూల్ నెంబర్ 267 కింద ఇచ్చిన వివరణను సభ్యులు గుర్తు చేసుకోవాలని రాజ్యసభ ఛైర్మన్ పేర్కొంటూ .. ఈనోటీసులు ఆ ఆదేశాలకు అనుగుణంగా లేనందున తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. కుంభమేళా నిర్వహణలో లోపాలు, రాజ్యాంగాన్ని అగౌరవపరచడంపై నోటీసులు వచ్చాయని అన్నారు. కుంభమేళా ఘటనపై చర్చ జరగాలంటూ ప్రతిపక్ష సభ్యులు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు

# ఉప ఎన్నికలకు సిద్ధం కండి

మొదటి పేజీ తరువాయి...



తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాలయాపన చేస్తున్నారని సుప్రీంకోర్టులో కేటీఆర్ జనవరి 29న రిట్ పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. అలాగే, ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై కూడా విచారణ కొనసాగుతుంది. ఈ క్రమంలో.. ఈ రెండు పిటిషన్లను కలిపి ఈ నెల 10వ తేదీన విచారిస్తామని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో పార్టీ మారిన వారిపై వేటు పడటం ఖాయమని, ఉప ఎన్నికలకు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకటరావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్ , అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీలో చేరారు. వీళ్లపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను.. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు అనర్హత పిటిషన్‌తో కలిపి విచారిస్తామని సుప్రీం ధర్మాసనం స్పష్టంచేసింది. పాత పిటిషన్‌తో కలిపి కేటీఆర్ పిటిషన్‌పై విచారణ చేస్తామని చెబుతూ తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంలో విచారణ జరుగగా.. సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేదాకనా అని ప్రశ్నించింది. స్పీకర్‌కు ఎంత సమయం కావాలో మీరే కనుక్కుని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఆదేశించింది. ఆపై తదుపరి విచారణను వాయిదా వేసింది.

# మంచు ఫ్యామిలీలో ఆస్తి చిచ్చు

మొదటి పేజీ తరువాయి...

జల్ పల్లిలోని ఫామ్ హౌస్ లో ఉంటున్నారు. సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారం తన ఆస్తులను స్వాధీనం చేసి ఇవ్వాలని కలెక్టర్ ను మోహన్ బాబు కోరారు. మోహన్ బాబు ఫిర్యాదు పై స్పందించిన జిల్లా కలెక్టర్.. పోలీస్ ల దగ్గర నుంచి మోహన్ బాబు ఆస్తులపై నివేదిక తీసుకున్నారు. అనంతరం జల్ పల్లి లోని ఫామ్ హౌస్ లో ఉంటున్న మంచు మనోజ్ కి నోటీసులిచ్చారు కలెక్టర్. ఈ క్రమంలోనే మనోజ్ తన లీగల్ టీంతో అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ను కలిశారు. ఆస్తుల వివాదంపై చర్చించారు. మళ్ళీ ఫిబ్రవరి 3న విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే మనోజ్ ఇవాళ విచారణకు హాజరయ్యారు

### రైల్వే కేటాయింపుల్లో

# తెలుగు రాష్ట్రాలకు పెద్దపీట

మొదటి పేజీ తరువాయి...

వ్యవస్థను పాటిస్తున్నాం. వందే భారత్ ట్రైన్లలో స్లీపింగ్ సీట్లపై ట్రయల్ జరుగుతోంది. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్ ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణలో 1,326 కి.మీ మేర ప్రస్తుతం కవచ్ టెక్నాలజీ ఉందని అన్నారు. మరో 1,026 కి.మీ.మేర ఈ టెక్నాలజీ ఏర్పాటు చేస్తున్నాం. 2026లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకొస్తాం. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తాం. తెలంగాణ నుంచి ప్రస్తుతం ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయి. పేద వర్గాల కోసం నమో భారత్ రైళ్లను నడుపుతున్నాం. త్వరలో దేశమంతా దాదాపు 100 నమో భారత్ ఎక్స్‌ప్రెస్‌లు తీసుకురానున్నాం. ఈ రైళ్ల ద్వారా పేద ప్రజలు ఎక్కువగా లబ్ది పొందనున్నారు‘ అని కేంద్ర మంత్రి తెలిపారు. ఏపీలో రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రూ.9,417 కోట్లు కేటాయించామని కేంద్ర మంత్రి తెలిపారు. యూపీఏ హయాంతో పోల్చితే ఈ కేటాయింపులు 11 రెట్లు ఎక్కువన్నారు. రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్ల రూపురేఖలను పూర్తిగా మారుస్తున్నామని.. ఈ స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు కేటాయించామన్నారు. ఏపీకి మరిన్ని నమో భారత్, వందేభారత్ రైళ్లు కేటాయించామన్నారు. రైళ్ల వేగం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికత సాయంతో రైల్వేల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఏపీలో ఇప్పటికే అనేక రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని.. అందుకే ఏపీ రైల్వే ప్రాజెక్టుల గురించి బ్జడెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

# ప్రజల నుండి స్వీకరించిన సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్ సంతోష్

### ప్రజావాణికి 28 దరఖాస్తుల స్వీకరణ


ప్రజావాణిలో వినతులను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి3(ప్రభాత ఉదయం)ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 28 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


హైదర్గూడ పోచమ్మ ఆలయంలో వసంత పంచమి సందర్భంగా పూజలు చేస్తున్న భక్తులు

# హైదర్‌గూడ శ్రీ పోచమ్మ ఆలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

### అమ్మవారిని దర్శించుకున్న అధిక సంఖ్యలో భక్తులు

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 3(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్గూడ పోచమ్మ దేవాలయంలో వసంత పంచమి పర్వదినం సందర్భంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సోమవారం అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్గూడా చారిత్రక శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయంలో వసంత పంచమి ఉత్సవం కనుల పండుగగా జరిగింది. శ్రీ సరస్వతి దేవి అమ్మవారి పూజ హెూమా కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నపిల్లల కు అక్షరాభ్యాసంతో పాటు భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు. సరస్వతి దేవి పేరిట పెన్ ల పంపిణీ జరిగిందని ఆలయ నిర్వాహకులు నరేందర్ తెలిపారు.



# కన్నుల పండువగా శ్రీ అంజన్న రథోత్సవం

### పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయస్వామికి

### ఆలయానికి పొటెత్తిన భక్తులు

గద్వాల, ఫిబ్రవరి 3(ప్రభాత ఉదయం)భక్తుల ఇలవేల్పు.....కోరికలు తీర్చే ధరూర్ మండలం పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన స్వామివారి రథోత్సవం కార్యక్రమం సోమవారం రాత్రి నిర్వహించారు. రథోత్సవానికి వచ్చే భక్తులతో పాటు బ్రహ్మోత్సవాల్లో స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం జనసంద్రంగా మారింది. ఇసుకేస్తే రాలనంత భక్తజన సందోహం మధ్య స్వామివారి రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్వామివారి రథోత్సవ కార్యక్రమంలో భాగంగా ముందుగా స్వామివారిని ప్రధాన ఆలయం నుండి ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈసందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి....నామస్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. రథోత్సవంపై స్వామివారి రాగానే ప్రధాన అర్చకులు రథానికి ప్రత్యేక పూజలు చేశారు. కాగా స్వామివారి రథాన్ని లాగడానికి భక్తులు పోటీపడ్డారు. కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇతర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తరలిరావడంతో దారులన్నీ భక్తులతో కిక్కిరిసిపోయింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు



డాక్టర్ సీ హెచ్ శ్రీనివాస్ రావును సన్మానిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్ర వేత్తలు..



మాట్లాడుతున్న డాక్టర్ సీ హెచ్ శ్రీనివాస్ రావు

బుద్వేల్, ఫిబ్రవరి3(ప్రభాత ఉదయం) : న్యూ ఢిల్లీలోని భారతీయ వ్యవసాయ పరిశోధన సం స్థ(ఐఏఆర్ఐ) డైరెక్టర్ గా ఇటీవల నియమితులైన డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావును భారత మృ తికాశాస్త్ర సంఘం హైదరాబాద్ చాప్టర్ అద్వర్యంలో సోమవారం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా సన్మానించారు. డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు వ్యవసాయ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి, రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్(నార్మ్) డైరెక్టర్ గా పనిచేశారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ సీహెచ్ విద్యాసాగర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను బీఎస్సీ అగ్రికల్చరల్ చదువుకున్న బాపట్ల వ్యవసాయ కళాశాల, పనిచేసిన సెంటర్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్(క్రీడా), నార్మ్ లలో తన అనుభవాలను పంచుకున్నారు. నిరంతర కృషి, పట్టుదల, సరైన లక్ష్యంతో కష్టపడే తత్వం. అందుబాటులో ఉన్న అన్ని వనరులను ఉపయోగిం చుకుని ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థలలో ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడాలని విద్యారులకు సూచించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ సీహెచ్ విద్యాసాగర్, విస్తరణ సంచాలకులు డాక్టర్ యాకాద్రి, వర్సిటీ మాజీ ఉప కులపతి డాక్టర్ ఎ.పద్మరాజు, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి.నరేందర్ రెడ్డిలు డాక్టర్ సీహెచ్ శ్రీనివాస రావు వివిధ రంగాలలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మృతికాశాస్త్రం అధ్యక్షురాలు డాక్టర్ జయశ్రీ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పవన్ చంద్రా రెడ్డి, శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



బస్తీ దవాఖాన పై కప్పు పెచ్చు లూడిన ప్రాంతాన్ని చూపుతున్న బండి నరసింహా

## పెచ్చు లూడిన మాణిక్యమ్మ కాలనీ బస్తీ దవాఖాన పై కప్పు

బుద్వేల్, ఫిబ్రవరి 3 (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ మాణిక్యమ్మ కాలనీలో ఉన్న బస్తీ దవఖాన పై కప్పు కు ఉన్న సీలింగ్ ఊడి ప్రమాదకరంగా మారిందని స్థానిక దళిత నాయకుడు బండి నర్సింహ్మా అన్నారు. సోమవారం ఆయన బస్తీ దవఖాన కు వెళ్లినప్పుడు ఊడిపోయిన సీలింగ్ కనిపించింది. చూసిన వెంటనే బండి నర్సింహ్మా సంబందింత అధికారులను ప్రశ్నించగా అది చాలా రోజులుగా అలానే ఉందన్నారు. ఈ సందర్భంగా బండి నర్సింహ్మా మాట్లాడుతూ, బస్తీ దవాఖాన పై కప్పు సీలింగ్ ను సంబందిత ఉన్నతాధికారులు బాగు చేయించాలన్నారు. బస్తీ దవఖాన లో బీపీ, షుగర్ పేషేంట్ల కోసం మందులను అందుబాటులో ఉంచాలన్నారు. అదే సమయంలో జీహెచ్ఎంసీ పారిశుధ్య సిబ్బంది బస్తీ దవఖాన పరిసరాలలో శుభ్రం చేయాలన్నారు. స్థానికులు మేకలను బస్తీ దవఖాన కిటికీలకు కట్టివేయకుండ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఆరోగ్యాన్ని అందించే బస్తీ దవఖానాలను జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని బండి నర్సింహ్మా అన్నారు. బస్తీ దవఖాన కు సంబందించిన ఉన్నతాధికారులు సైతం మాణిక్యమ్మ కాలనీ బస్తీ దవఖాన ను సందర్శించి జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని కోరారు.



పి రత్నాకర్ రావు

## విద్యుత్ సమస్యలుంటే తెలియజేయండి: డీఈ పి.రత్నాకర్ రావు

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 3 (ప్రభాత ఉదయం): విద్యుత్ వినియోగదారులు తమ ప్రాంతాలలో ఉన్న విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని వాటిని క్షేత్ర స్థాయిలోనే పరిశీలించి పరిష్కరిస్తామని రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ ఇంజనీర్ పి.రత్నాకర్ రావు అన్నారు. సోమవారం శివరాంపల్లిలోని విద్యుత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం వేసవి కాలంలో విద్యుత్ సమస్యలను ఎదుర్కొనకుండ నిరంతర విద్యుత్ అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించిం దన్నారు. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు వేసవిలో వినియోగదారులు ఇబ్బందులు గురికాకుండ ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిశీలించి అంచనాలు రూ పొందిస్తున్నారని వాటిని సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.




వాల్ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న మాదిగ నాయకులు


## లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమానికి వేలాదిగా తరలిరండి

బుద్వేల్, ఫిబ్రవరి3 (ప్రభాత ఉదయం) : ఈ నెల 7న నగరంలో నిర్వహించనున్న లక్ష డప్పులు, వేయి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సోమవారం సాయంత్రం రాజేంద్రనగర్ సర్కిల్ లోని మాదిగ నాయకులంతా పార్టీలకతీతంగా సమావేశం అయ్యారు. బుద్వేల్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. మాదిగ ఉద్యోగ ఫెడరేషన్ రాష్ట్ర ఉ పాధ్యక్షులు పోతురాజు యాదయ్య మాదిగ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాదిగ నాయకులు వనం నర్సింహ్మా మాదిగ , మదిలేటి మాదిగ, క్యాసారం శంకర్ రావు మాదిగ. ననాగారి రాంచందర్ మాదిగ, కోరని బాల్ రాజ్, జోగి రవి, సోమారం రాజ్ కుమార్ , కోరని వరప్రసాద్, జి సామేల్, ఎడ్లకాడి సూర్యం. వీర్లపల్లి నవీన్ కుమార్, జాన్ ప్రవీణ్ తో పాటు పెద్ద సంఖ్యలో మాదిగ నాయకులు పాల్గొన్నారు.

## హిమాయత్ సాగర్ జలాశయం పరివాహక ప్రాంతంలో పుట్టగొడుగులుగా వెలుస్తున్న ప్రహరీ గోడలు, షెడ్లు



హిమాయత్ సాగర్ పరీవాహక ప్రాంతంలో పుట్ట గొడుగులు గా వెలుస్తున్న ప్రహరీ గోడలు, షెడ్లు



హిమాయత్ సాగర్ జలాశయం

బుద్వేల్, ఫిబ్రవరి 3 (ప్రభాత ఉదయం): హిమాయత్ సాగర్ జనాశయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉంది. జంట నగరాలకు తాగునీరు అందించిన ఈ జలాశయం నేడు కబ్జా కొరల్లో చిక్కుకొని విలవిల లాడుతుంది. హిమాయత్ సాగర్ నుంచి కొత్వాల్ గుడావైపు వెళ్లే దారిలో చేరువు వరకు కబ్జాలు జరుగుతున్నాయి. ఈ మధ్యకాలంలో ఈ కబ్జాలు మరీ ఎక్కువగా కనిపిస్తున్నాయి.

**హైడ్రా అధికారులు దృష్టి సారించాలి :**

హిమాయత్ సాగర్ జలాశయాన్ని ఆనుకుని జరుగుతున్న ఆక్రమణలను హైడ్రా అధికారులు ఒకసారి పరిశీలించి నిజంగానే ఆక్రమణలు జరిగినట్లయితే వాటిని తొలగించాల్సిన అవసరం ఉంది.

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే కార్తీక్ రెడ్డిని చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు: మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్



కుంభమేళాలో జ్యోతి వెలిగిస్తున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 3(ప్రభాత ఉదయం) పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ... మధ్యంతర ఎన్నికలు రావడం ఖాయమని... రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా కార్తీక్ రెడ్డిని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ అన్నారు. సోమవారం రాత్రిప్రయోగ్ రాజ్ కుంభమేళాలో కుటుంబ సభ్యులతో కలిసి కుంభమేళ సంగమం లో స్నానం చేసి రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు గంగమ్మ తల్లి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకుంటున్నారు. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ సబితా ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయంగా ఉంటూ వారి కుటుంబంలో రాజేంద్రనగర్ఎమ్మెల్యేగా చూడాలని తహతలాడుతున్న ప్రజల కోరికను నెరవేర్చాలని గంగమ్మ తల్లి నీ కోరుకున్నారు. కాశీలోని విశ్వనాధుని అయోధ్యలోని రామయ్య ని వారి కుటుంబం గురించి ప్రార్థించి అయోధ్య రామయ్య ని దర్శించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో కోరుకున్న మాజీ కౌన్సిలర్ వెంకటేష్ కోరుకున్నారు.



కాటేదాన్ గణేశ్ నగర్ చౌరస్తాలో కేంద్ర బడ్జెట్ ప్రతులను తగుల బెట్టిన సిపిఎం నాయకులు

## కేంద్ర బడ్జెట్ లోపభూయిష్టికం: సీపీఎం

బుద్వేల్, ఫిబ్రవరి3(ప్రభాత ఉదయం): దేశంలో 77 కోట్ల మంది వ్యవసాయ రంగంలో ఉన్నప్పటికీ కనీస మద్దతు ధర హామీ పదేళ్లుగా అమలు చేయలేదని, కేంద్ర బడ్జెట్ దేశ అభివృద్ధి ని బలహీన పరిచేదిగా ఉందని రాజేంద్రనగర్ మండల సీపీఎం కార్యదర్శి జె.రుద్రకుమార్ అన్నారు. సోమవారం కాటేదాన్ చౌరస్తాలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. సీపీఎం పార్టీ రాజేంద్రనగర్ సర్కిల్ సీనియర్ నాయకులు ఎస్.రామ్మోహన్ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం జరిగిం ది. రైతు రుణమాఫీ చేయాలని, ఉ పాధి హామీ పథకానికి బడ్జెట్ లో నిధులు పెంచాలన్నారు. కార్మికులకు కనీస వేతనంగా రూ. 26వేలు ఇవ్వాలన్నారు. 60వేల కోట్ల కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల వాటాల విక్రయం ద్వారా ఆదాయం సమకూర్చుకోవడం ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేయడమేనన్నారు. కార్పొరేట్ కంపెనీలు, పెటుబడిదారులకు రెండు లక్షల 14వేల కోట్ల బకాయిలను మాఫీ చేసి ప్రభుత్వ రంగ బ్యాంకులను బలహీనపరుస్తున్నా రన్నారు. ఇలా అనేక రకాలుగా బడ్జెట్ దేశాభివృద్ధికి ఆటంకంగా మారిందన్నారు. నిరసన కార్యక్రమంలో నాయకులు పి.భాస్కర్, కె.రాజు, సచిన్, దత్తు, మల్లేశ్, శశికాంత్, లక్ష్మణ్, యాదగిరి, మర్సింహ్మా, నరహరి, కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు



వ్యవసాయ విశ్విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ సీ హెచ్ విద్యా సాగర్‌ను సన్మానించిన రాజేంద్రనగర్ అంబేద్కర్ సంఘం నాయకులు

## వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ సీహెచ్ విద్యా సాగర్‌కు సన్మాణం

బుద్వేల్,' ఫిబ్రవరి3(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా నియమితులైన డాక్టర్ సీహెచ్ విద్యాసాగర్ ను సోమవారం రాజేంద్రనగర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సన్మానించారు. సంఘం అధ్యక్షులు గొడుగు సంజీవ ఆధ్వర్యంలో నాయకులు పత్యార నర్సింహ్మా, పెంద్యాల జంగయ్య, పెరుమాళ రవీందర్, నిమ్మల మోహన్, ప్రసాద్, రాఘవేంద్ర తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.




వాహన దారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

## నిబంధనలననుసరించి వాహనాలను నడిపించాలి

బుద్వేల్, ఫిబ్రవరి3(ప్రభాత ఉదయం) : తల్లిదండ్రులు మైనర్లుగా ఉన్న తమ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్ ఆద్వర్యంలో పోలీసులు వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. అందులో బాగంగా సోమవారం అజీజ్ నగర్ చౌరస్తా , గండిపేట్ చౌరస్తా, మొయినాబాద్ ప్రాంతాలలో నిబధనలకు విరుద్ధంగా వాహనాలను నడుపుతున్న పలువురి పై కేసులు నమోదు చేశారు. రాంగ్ రూట్లో వాహనాలను నడపవద్దని సూచించారు. లైసెన్సులు లేకుండ వాహనాలను నడపవద్దన్నారు. సెల్ఫోన్ మాట్లాడుతు వాహనాలు నడిపినా , మద్యం సేవించి వాహనాలు నడిపినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## వేసవిలో విద్యుత్తు అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు

**కందుకూరు విద్యుత్ డివిజన్ డి ఈ గోపాలకృష్ణ**

కందుకూరు, ఫిబ్రవరి 3(ప్రభాత ఉదయం) రాబోయే వేసవిలో విద్యుత్ వినియోగదారులు ఇబ్బందుల గురి కాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు కందుకూరు విద్యుత్ డివిజన్ డి ఈ గోపాలకృష్ణ తెలిపారు. సోమవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలను తెలుసుకునేందుకు అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ ను అందించాలని లక్ష్యంతో ముందుకు వెళుతుందని ఆ దిశలో యంత్రాంగం పనిచేయటానికి సన్నాహాలు చేస్తోందన్నారు. విద్యుత్ వినియోగదారులు తమ ప్రాంతాలలో ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న సమీపంలో ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని వాటిని సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.



కొత్తకోట పట్టణంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

## కొత్తకోట మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే జీఎంఆర్

### పట్టణ కేంద్రంలో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ నిర్వహించిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, ఫిబ్రవరి 3(ప్రభాత ఉదయం) కొత్త కొత్తకోట మున్సిపాలిటీ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేపట్టి ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జిఎంఆర్ అన్నారు. సోమవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన స్థానిక పార్టీ నాయకులతో కలిసి శ్రీకారం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సాగర కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, మైనార్టీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి, ఖాద్రీయ మజీద్ వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలకు, 13వ వార్డులో పలు సిసి రోడ్ల నిర్మాణానికి , నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, పాకనాటి యాదవ సంఘ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాలకు నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... నేడు కొత్తకోట మున్సిపాలిటీలో 2 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ నిర్వహించడం జరిగిందని తెలిపారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరైన వాటిని ఖర్చు చేయలేదని బిఆర్ఎస్ తీరు మండపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు



## పలు శుభకార్యాలలో పాల్గొన్న రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, ఫిబ్రవరి 3(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం అమడబాకుల గ్రామంలో వెంకటేశ్వర స్వామి జాతరలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ఎమ్మెల్యే జిఎంఆర్ తో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అడ్డాకుల మండల కేంద్రంలో శివ స్వాముల మహా పడిపూజ కార్యక్రమం, కొత్తకోటలో పలు శుభకార్యాలలో ఎమ్మెల్యే జియంఆర్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేసిన హైడ్రా అధికారులు

శంషాబాద్, ఫిబ్రవరి 3( ప్రభాత ఉదయం) శంషాబాద్ లో వెలసిన పలు అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు సోమవారం కూల్చివేశారు. మున్సిపల్ పరిధిలోని సంపత్ నగర్. ఊట్ పల్లి ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మించిన పలు కట్టడాలపై ఫిర్యాదులు రావడంతో స్పందించిన హైడ్రా అధికారులు సోమవారం కూల్చివేతలకు ఉపక్రమించారు. ప్రభుత్వ స్థలాలు. నాలాలు. చెరువులు కుంటలు రోడ్డు పక్కన స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెద్ద ఎత్తున హైడ్రా సిబ్బందితో కలిసి వచ్చిన అధికారులు అక్రమ కట్టడాలను కూల్చి వేశారు.



యంత్రాలను పరిశీలిస్తున్న రైతులు

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వ్యవసాయ యంత్ర ప్రదర్శన మేళ

బుద్వేల్, ఫిబ్రవరి3(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని ఫార్మ్ ఇంప్లిమెంట్స్ స్కీం లో బాగంగా సోమవారం యంత్ర పరికరాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. వ్యవసాయ యంత్ర పరికరాల విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ, వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు యాంత్రీకరణను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ సమర్థవంతమైన వ్యవసాయ ఉత్పత్తి కోసం కీలకమైనదన్నారు. ఇది రైతులకు పంట సంరక్షణ, చిత్తన పరికరాల వినియోగం, శరీర శ్రమను తగ్గించడం, వ్యవసాయ ఖర్చులను తగ్గించడంలో సహాయపడుతుందన్నారు. రైస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ దామోదర్ రాజు మాట్లాడుతూ, నూతన వ్యవసాయ యంత్ర పరికరాలు, వ్యవసాయ ఉత్పత్తి సామార్థ్యాన్ని పెం చడానికి సమయం. శ్రమను ఆదా చేయడానికి వ్యవసాయ యాంత్రీకరణ ఉపయోగపడుతుం దన్నారు. మొక్కజొన్న పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుజాత. ఏరువాక తాండురు కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో కళ్యాణ మండపం నిర్మించడం సంతోషకరం



కళ్యాణ మంటపంను పరిశీలించి ఫోటో దిగిన నాయకులు

బుద్వేల్, ఫిబ్రవరి3( ప్రభాత ఉదయం) : మైలార్ దేవుపల్లి హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో రూ.35 లక్షలతో నిర్మించిన కళ్యాణ మండపం పనులు సకాలంలో పూర్తి కావడం సంతోషకరమని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రహరీగోడ, మరమ్మత్తు, సుందరీకరణ పనులు కూడా సకాలంలో పూర్తి చేయాలన్నారు. సోమవారం ఆయన జీహెచ్ఎంసీ అధికారులతో కలసి మైలార్ దేవుపల్లి కళ్యాణ మండపం పనులను పరిశీలించారు. కళ్యాణ మండపాన్ని నిర్మించడానికి అవకాశం కల్పించిన దేవునికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ సందర్భంగా మైలార్దేవుపల్లి హనుమాన్ దేవాలయ కమిటీ ప్రతినిధులు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిని సన్మానించి దన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు అక్కెం క్రిష్ణాయాదవ్, రావుల భాస్కర్, చిన్న జంగయ్య, దాసు, అనిల్ ముదిరాజ్, సురేందర్ ముదిరాజ్, పాండు యాదవ్. నవారు మురళీధర్ రెడ్డి , నర్సింహ్మా, శర్మ, ఉడుత లక్ష్మీ, తలారి చిన్న, నాగమణి, ఎ.శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి :**

బృందావన్ కాలనీలో రూ.30లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలసి పరిశీలించారు. ఎలాంటి లోపాలు లేకుండ పనులు చేపట్టాలన్నారు. సకాలంలో సీసీ రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం ఏఈ నర్సింహ్మ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## తెలంగాణ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్‌లో బంగారు, వెండి, పతకాలు సాధించిన పోలీసులు


కొత్తకోట, ఫిబ్రవరి 3(ప్రభాత ఉదయం) మూడవ తెలంగాణ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ మీట్ 2025 కరీంనగర్ జిల్లాలో జరిగిన 38 ఈవెంట్స్ లలో త్వైకాండో గేమ్ కు సంబంధించిన కొత్తకోట చెందిన త్వైకాండో విద్యార్థులు పోలీస్ డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్న ఏ ఆర్ కానిస్టేబుల్స్ అండర్ 58 క్యాటగిరి లో ఎం యాదగిరి( కనిమేట్ట) గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందని అలాగే అండర్ 68 కేటగిరి నందు జి. కురుమూర్తి (కొత్తకోట) సిల్వర్ మెడల్ సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా కొత్తకోట ఎస్సై ఆనంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయే జ్,సుభాష్, మాస్టర్ పరశురాములు ,శివశంకర్ ,రవి మాస్టర్ మరియు సీనియర్ మాస్టర్లు పెంటన్న , నరేందర్ సాగర్, సంతోష్ , నరేష్ నాయుడు, రమేష్ రెడ్డి, మాధవ్ నాయుడు,శివయ్య పలువురు అభినందించారు.

## పెట్టుబడిదారుల అనుకూల బడ్జెట్

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి




గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి3(ప్రభాత ఉదయం)కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా పెట్టుబడిదారులు కార్పొరేటర్ శక్తుల అనుకూల బడ్జెట్ గా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా కార్మిక వ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలకు దూరంగా వారిపై భారాలు మోపి పెట్టుబడి దారులకు లాభాలు కట్టిపెట్టే విధంగా ఉందని విమర్శించారు. కేంద్రమే వేతన జీవులకు నెలకు రూ. 8,300 వేతనాన్ని నిర్ణయించినప్పుడు,ఇది పన్ను చెల్లింపుదారులకు ఉపయోగపడే బడ్జెట్ ఏ విధంగా అవుతుందని ప్రశ్నించారు. పెట్టుబడిదారులు కార్పొరేటర్ల సంపద ఆదాయాలపై వారి ఆదాయానికి తగ్గటుగా పన్నులు వేయడం ద్వారా ఆదాయ అసమానతలు తగ్గి పేదలకు మేలు చేరే అవకాశం ఉ ందని,కానీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో సంపద వికేంద్రీకరణకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని డిల్లి, బీహార్ రాష్ట్రాలకు అధిక నిధుల కేటాయించి ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేసి సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాల పూర్తయిన ఇప్పటివరకు విభజన హామీలను అమలు చేయకుండా తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారని విమర్శించారు. బడ్జెట్ ని మళ్ళీ సవరించి పేదలు మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి తెలంగాణకు విభజన హామీల అమలుకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి నరసింహ్మా ఉప్పేర్ నరసింహ్మా, బాలకృష్ణ, మజ్జిగ ఆంజనేయులు, తిరుపతన్న, రామకృష్ణ,వీరేష్, రామంజనేయులు, విష్ణు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## స్నేహ చికెన్ జలదోపిడీని అడ్డుకోండి

### జలదోపిడీతో తీవ్రంగా నష్టపోతున్న కుడికాలువ ఆయకట్టు రైతాంగం
### పరిశ్రమకు సహకరిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి
### బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

కొత్తకోట, ఫిబ్రవరి 3(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం కానాయపల్లి శంకరసముద్రం రిజర్వాయర్ నుంచి అక్రమంగా జలదోపిడీ చేస్తున్న స్నేహ చికెన్ పరిశ్రమపై చర్యలు తీసుకుని, కుడి కాలువ ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఈమేరకు కొత్తకోటలో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ... ప్రభుత్వ అనుమతులను విస్మరించి అడ్డాకుల స్నేహ కోళ్ల పరిశ్రమ దొంగతనంగా నీళ్లు తీసుకెళ్తుందని, దీంతో కుడి కాలువ ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే జోక్యం చేసుకుని జలదోపిడీని అడ్డుకోవాలని ఎమ్మెల్యే జిఎంఆర్ ని కోరారు. కుడి కాలువ ఆయకట్టు పరిధిలోని కొత్తకోట పెద్దమందడి అడ్డాకుల కౌకుంట్ల మండలాల చెందిన 18 గ్రామాలలోని 8 వేల ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని, ఆయకట్టుకు నీరు అందించడం కోసం మోటార్లతో నీళ్లు ఎత్తిపోస్తున్న కూడా ఒకే పంట పండించుకుంటున్నారని, ఈ పంట పండించుకోవడానికి రైతులు ప్రతి రోజు శివరాత్రి జాగరణ చేయక తప్పడం లేదన్నారు. రైతులకు కష్టాలు తప్పాలంటే గ్రావెల్ ద్వారా కుడికాలువకు సాగునీరు అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని కొరారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే స్నేహ కంపెనీ అక్రమాలపై విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకుని, రైతులను ఆదుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు వజగౌని వెంకటన్న గౌడ్, భీమన్న నాయుడు, అంజన్న యాదవ్, బత్తుల జితేందర్ గౌడ్, గుర్రం రాఘవేందర్, దేవర శివ, మ్యాదరి రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు యూటర్న్

### కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన గోటూరి పవన్ గౌడ్



శంషాబాద్, ఫిబ్రవరి 3( ప్రభాత ఉ దయం) శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోటూరి పవన్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ప్రకటించారు. టిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మున్సిపల్ మధురానగర్ వార్డు అధ్యక్షుడిగా పని చేసిన గోటూరి పవన్ కుమార్ గౌడ్ పార్లమెంట్ ఎన్నికల సమయంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు . టిఆర్ఎస్ పార్టీలో మధురానగర్ 23వ వార్డు శాఖ అధ్యక్షుడిగా పనిచేసిన ఆయన కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక నాయకుడిగా కొనసాగారు. కాగా పార్టీ రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ప్రకటించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608